అగ్నిధార
http://www.agnidharanews.com

# దిశ సమావేశం నిర్వహించిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశంలో ముఖ్య అతిధిగా దిశ సమావేశ చైర్మన్ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ మల్లు రవి పాల్గొని నాగర్ కర్నూల్ జిల్లా లో ఉన్న శాఖల అధికారులను వారి వారి శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, గృహ జ్యోతి ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్ అదేవిధంగా 500 లకు గ్యాస్ సీలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ, ఉచిత బస్సు వంటి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఒక్కొక్క శాఖల వారిగా అధికారుల నుండి సమాచారాన్ని సేకరించి, ఎక్కడ కూడా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం లో నిర్లక్ష్యం చేయవద్దని తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లోన్ లను ఆలస్యం చేయకుండాల బ్ధిదారులకు అందించాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జిల ద్వారా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో విద్యార్థులకు మంచి భోజనం అందుతుందా అని అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా ఎక్కడ ఎక్కడ గురుకుల పాఠశాల లో ఎన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయో తెలుసుకొని త్వరత గతిన ఖాళీలనుభర్తీ చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గ్రామాలలో త్రాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ అదనపు కలెక్టర్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్,( సుల్తానాబాద్ ):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల విద్యార్థినిలు ఇటీవలే ప్రకటించిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రభుత్వం హైదరాబాద్ ప్రజాభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపల్ గిరిజకు 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం గర్రేపల్లి గురుకుల పాఠశాల ప్రెషర్స్ డే కార్యక్రమానికి తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు హాజరై ప్రిన్సిపాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి సావిత్రిబాయిపూలే చిత్రపటం ఉన్న టి జి పి ఏ మెమెంటో తో సత్కారం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా ఇంచార్జీ సిలుముల సంజీవ్, జిల్లా నాయకులు కె ఎల్ మూర్తి, గుండేటి శ్రీనివాస్, పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల పేరెంట్స్ కమిటి సోషల్ మీడియా ఇంచార్జీ లంక దాసరి భాస్కర్, గర్రేపల్లి పేరెంట్ కిన్నెర సతీశ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు రవి జన్మదిన వేడుకలు

తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, పిసిసి క్రమశిక్షణ సంఘం చైర్మన్ డాక్టర్ మల్లు రవి జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఒకరికి ఒకరు కేకు తినిపించుకున్నారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు డేవిడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ గౌడ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, జనరల్ సెక్రటరీ సభవట్ రాజేందర్ నాయక్, నాయకులు రేణు రెడ్డి, పబ్బతి వెంకటయ్య, తుమ్మ నరసింహ, గణేష్, జనార్దన్ రెడ్డి, దేశా నాయక్ చంద్రారెడ్డి, పాండు, శంకర్, పవన్ వాల్మీకి, మూడవత్ శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజత్ మిశ్రాని కలిసిన ఎంపీ వంశీకృష్ణ

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** తెలంగాణకు సరైన ఎరువుల సరఫరా లోపిస్తున్న అంశంపై, నేడు కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రాజత్ మిశ్రాని న్యూఢిల్లీలో కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పలు అంశాలపై కీలకంగా చర్చించారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ అనుకున్న ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోలేకపోవడం వల్ల, రాష్ట్ర రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని వివరించారు. యూరియా, డీఏపీ వంటి ముఖ్య ఎరువుల కొరత వల్ల సీజనల్ పంటల ఉత్పత్తిపై తీవ్రమైన ప్రభావంపడుతోందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎంపీరాష్ట్రానికి ప్రత్యేక కోటా కేటాయింపు లాజిస్టిక్స్ సమస్యలు తక్షణ పరిష్కారం రామగుండం ప్లాంటు సామర్థ్యాన్ని పెంపుదల ప్రైవేట్ ఎరువు విక్రయదారుల నియంత్రణతదితర అంశాలను రాజత్ మిశ్రా దృష్టికితీసుకొచ్చారు. రాజత్ మిశ్రా ఈ సమస్యలను సానుకూలంగా తీసుకొని స్పందించారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో జరిగిన లోటును ఈ సీజన్‌లో పూర్తిగా భర్తీ చేస్తామని తెలంగాణకు మొత్తం 2.7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులుసరఫరా చేస్తామన్న హామీ ఇచ్చారు.

**రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తా ఎంపీ వంశీకృష్ణ.**

**ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ:**

రామగుండం వంటి జాతీయ స్థాయి ఎరువుల ప్లాంట్ తెలంగాణలో ఉన్నా, అక్కడి రైతులకు సరైన ఎరువులు దక్కకపోవడం అన్యాయమని కేంద్రానికి తెలియజేశాను. ఈ వ్యవహారంలో పాలసీ స్థాయిలో మార్పులు అవసరం. నా పోరాటం ఒక్క పార్టీ కోసం కాదు, రైతు కోసం. ఎరువుల కొరత వల్ల ఒక్కరైనా రైతు నష్టపోవద్దని నేను నిరంతరం కృషి చేస్తున్నాను. ప్రతి బస్తా ఎరువుకూ మా పోరాటం కొనసాగుతుంది



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ, కేంద్రం నుంచి సహకారం అందుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనిఎంపీ పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైతే పార్లమెంటు ఆందోళనలకు సైతం వెనుకాడమని హెచ్చరించారు.

## ముర్మూర్ పంప్ హౌజ్ మరమతుల కారణంగా నీటి సరఫరా అంతరాయం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** మిషన్ భగీరథ ముర్మూర్ పంప్ హౌజ్ మోటార్ల మరమ్మత్తు పనులు జరుగుతున్న కారణంగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నల్లాల ద్వారా నీటి సరఫరాకు రేపు అనగా బుధవారం తేదీ : 16.07.2025 రోజున ఉదయం 8.00 గంటల నుండి తేదీ 17.07.2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు అంతరాయం కలుగనున్నది. ఆ తరువాత సరఫరా యధావిధిగా కొనసాగుతుంది. కావున . ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని జె. అరుణశ్రీఅడిషనల్ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మత్స్యశాఖ కమిషనర్ ను కలిసిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి

– మత్స్య కార్మికుల పలు సమస్యలు పరిష్కరించాలి కోరిన క్రాంతి



**అగ్నిధార న్యూస్ మంథని :** హైదరాబాద్ లోని ఫిషరీస్ కార్యాలయంలో తెలంగాణ మత్స్యశాఖ కమిషనర్ నిఖిల ను మంగళవారం మత్స్యశాఖ పెద్దపల్లి జిల్లా డైరెక్టర్, మంథని మత్స్యశాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల పలు సమస్యలను మత్స్యశాఖ కమిషనర్ కు వివరించారు. ఈ క్రమంలో మంథని ( కే - 8 ) సొసైటీకి సంబంధించిన నూతన సభ్యత్వాలు గత 2 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, ఆ నూతన సభ్యత్వాలను త్వరగా ఆమోదించవలసిందిగా కమిషనర్ ను కోరారు. అలాగే మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల బదులు నగదు పంపిణీ జరిగేలా చేసి, పలు మత్స్య కార్మికులకు సమస్యలు పరిష్కరించి, అండగా ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు.

## డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో సభ్యుడి జన్మదిన వేడుకలు




**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆర్టీఐ ఎక్స్ప్రెస్ మంథని రిపోర్టర్ కాశీపేట శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీకాంత్ తో కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో శ్రీకాంత్ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సభ్యులంతా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కోశాధికారి గడిపెల్లి అజయ్, నాగేపెల్లి రాజబాపు, ఏగోలపు సంతోష్ గౌడ్, కాసర్ల శంకర్, ఎండీ సుభాన్, చేరాల రవీందర్ నేత, మాడిశెట్టి సంతోష్, అసంపల్లి స్వామి, ఆకుల వేణు, చిలివేరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.


## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం తాళ్లగుట్ట తండాకు చెందిన రాత్లావత్ కమ్లి, వాల్య దంపతుల కుమారుడు వంశీ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయాన్ని స్థానిక యువజన కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ ద్వారా తెలుసుకున్న దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మృతుని కుటుంబానికి 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, దేవేందర్, హరికిషన్ శ్రీను భాను లక్ష్మణ్ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని సోమవారం జరిగిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెంకటయ్యగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి భుజం తట్టి వెంకటయ్య గౌడ్ ను అభినందించారు. అంతకు ముందు ఎంపీ మల్లు రవినీ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

